News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :47 | ఖమ్మం | గురువారం, ఏప్రిల్ 4, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకం.. సీటును గెలుచుకుందాం



**కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండని పిలుపు**

**మెదక్‌లో పార్టీకి పూర్వవైభవం తీసుకుని వద్దామన్న రేవంత్ రెడ్డి**

**సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దామన్న ముఖ్యమంత్రి**

సీకే న్యూస్ హైదరాబాద్ : ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకమని... ఈ స్థానంలో పార్టీని గెలిపించి పూర్వవైభవం తీసుకువద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిలు, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలన్నారు.

వివరాలు 2లో..

# కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం..

# ఏడుగురు మృతి

**కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటన పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి**



- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి
- ప్రమాదానికి గల కారణాలపై ఆరా
- బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కలెక్టర్, ఎస్పీలను ఆదేశాలు

సీకే న్యూస్ హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులో గల కెమికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్బీ కెమికల్స్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ఎగిరిపడ్డారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు మృతి చెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. రియాక్టర్ పేలుడు ధాటికి రెండు భవనాలు కుప్పకూలాయి. గాయపడిన వారిని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మంటల్లో చిక్కుకున్న కార్మికులు కాపాడాలంటూ ఆర్తనాదాలు చేసినట్లు స్థానికులు వెల్లడించారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 50 మంది కార్మికులు ఉన్నారు. పరిశ్రమలో మరో రియాక్టర్‌కు మంటలు వ్యాపించాయి. మరో రియాక్టర్ పేలితే ప్రమాదం అని అధికారులు అంటున్నారు. పరిశ్రమ పరిసరాల నుంచి ప్రజలను పోలీసులు ఖాళీ చేయిస్తున్నారు. ప్రమాదానికి కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు లోపల రియాక్టర్ పేలి భవనాల శకలాలు ఐదు వందల మీటర్ల ఎత్తున ఎగిసిపడ్డాయని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద స్థలాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి పరిశీలించారు.

మెదక్ జిల్లా హత్నూరు మండలం చందాపూర్‌లోని ఎస్బీ కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. సహాయక చర్యలు చేపట్టాలని ఫైర్ సర్వీసెస్ డీజీని ఆదేశించారు. డీజీ నాగిరెడ్డి ఘటానస్థలికి చేరుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కలెక్టర్, ఎస్పీలను సీఎం ఆదేశించారు. ఘటనాస్థలంలో పరిస్థితిని మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖలు పర్యవేక్షిస్తున్నారు. కంపెనీలో రక్షణ చర్యలు లేకపోవడం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని కొండా సురేఖ అన్నారు. మంటలు ఆరిపోయిన తర్వాత మృతులను గుర్తిస్తామని కలెక్టర్ చెప్పారని తెలిపారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

**కేసీఆర్ దిగ్భ్రాంతి**

ఎస్బీ కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేలుడులో తీవ్రంగా గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. అందరికీ మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

ఈ రోజు సాయంత్రం ఎస్బీ కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 7గురు మృతి చెందగా, 25 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ప్లాంట్‌లో 50 మంది కార్మికులు ఉన్నారు. రియాక్టర్ పేలడంతో తమను కాపాడాలంటూ కార్మికులు ఆర్తనాదాలు చేశారు.

## మంత్రి కొండా సురేఖతో పాటు మరో ఇద్దరికి కేటీఆర్ లీగల్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ అంశంలో తప్పుడు ఆరోపణలు చేశారని లీగల్ నోటీసులు
- వారంలోగా క్షమాపణ చెప్పాలన్న కేటీఆర్
- క్షమాపణ చెప్పకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిక



సీకే న్యూస్ హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ మంత్రి కొండా సురేఖతో పాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లీగల్ నోటీసులు పంపారు. కేటీఆర్ నోటీసులు పంపిన వారిలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి ఉన్నారు. తన పరువుకు భంగం కలిగేలా తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై వారంలోగా క్షమాపణ చెప్పాలని... లేకపోతే పరువు నష్టం దావా వేస్తానని నోటీసులో ఆయన పేర్కొన్నారు. ఈ ఉదయం ప్రెస్ మీట్ లో కేటీఆర్ మాట్లాడుతూ.. తనపై దుష్ప్రచారం చేస్తే మంత్రి అయినా,

వివరాలు 2లో..

## మిర్చి ధర ఢమాల్!

- మార్కెట్లలో సీజన్ కనిష్ఠానికి రేట్లు
- ఖమ్మంలో ఒక్కరోజే రూ.1,000 కిందకు
- వరంగల్, గుంటూరులోనూ ఇదే పరిస్థితి
- మిర్చి రైతుల్లో ఆందోళన
- విదేశీ డిమాండ్ తగ్గడం వల్లేనా..!
- సీజన్ ప్రారంభం నుంచి 5 వేలు పడిన ధర



సీకే న్యూస్ హైదరాబాద్ : రైతులకు ఏటా సిరులు కురిపిస్తున్న ఎర్ర బంగారం మిర్చి.. ఈ సంవత్సరం ఊరించి ఉసూరుమనిపించింది. సీజన్ ప్రారంభంలో ఆశాజనకంగా ప్రారంభమైన ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టి ప్రస్తుతం కనిష్ఠానికి పడిపోయాయి. సాధారణంగా పంట తగ్గినప్పుడు ధర పెరగాల్సి ఉండగా...

వివరాలు 2లో..

## చంద్రబాబుకు పేదలపై ఇప్పుడు ప్రేమ పుట్టుకొచ్చిందా?



- ఏపీలో రాజకీయ దుమారం రేపుతున్న పెన్షన్ల వ్యవహారం
- సచివాలయాల్లో పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం
- వృద్ధుల ఉసురు తగులుతుందంటూ చంద్రబాబుపై పేర్ని నాని ఫైర్

వివరాలు 2లో..

## వాలంటీర్లు పెన్షన్ ఇవ్వకూడదన్న ఈసీ ఆదేశాలను సవాల్ చేస్తూ పిటిషన్.. కొట్టేసిన ఏపీ హైకోర్టు

- పింఛన్ల పంపిణీలో వాలంటీర్లు పాల్గొనరాదని ఈసీ ఆదేశాలు
- ఈసీ ఆదేశాలను హైకోర్టులో సవాల్ చేసిన గుంటూరుకు చెందిన మహిళ
- ఈసీ ఆదేశాలను సమర్థించిన హైకోర్టు

వివరాలు 2లో..



## అవినీతిపరులను వదిలేది లేదు... వారికి జైలు లేదా బెయిల్ రెండే ఆప్షన్స్

- బీజేపీని నిలువరించేందుకు తృణమూల్ హింసను ఎంచుకుందని... దీనిని యావత్ దేశం చూస్తోందన్న మోదీ
- అవినీతిపరులంతా ఏకమై కూటమిగా ఏర్పడ్డారని విమర్శలు
- ఎన్ని బెదిరింపులు వచ్చినా బెంగాల్ బీజేపీ కార్యకర్తలు ముందుకు వెళ్తున్నారని ప్రశంస



సీకే న్యూస్ హైదరాబాద్ : అవినీతికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి తాను కట్టుబడి ఉన్నానని, అవినీతికి పాల్పడే వారికి జైలు లేదా బెయిల్ అనే రెండు ఆప్షన్స్ మాత్రమే ఉన్నాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. బుధవారం నమో యాప్ ద్వారా పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీజేపీ కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడుతూ... బెంగాల్లో బీజేపీని నిలువరించేందుకు తృణమూల్ కాంగ్రెస్ హింసను ఎంచుకుందని...

వివరాలు 2లో..

# మిర్చి ధర ఢమాల్!

ఈ ఏడాది దిగుబడి తగ్గడంతో పాటు ధర కూడా తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత ఏడాది ఖమ్మం మార్కెట్‌లో సీజన్ ప్రారంభంలో గరిష్ఠంగా రూ.24 వేలు పలుకగా సీజన్ చివరిలో రూ.20 వేల వరకు చేరింది. ఈ సీజన్ ప్రారంభమైన డిసెంబరులో క్వింటాల్ రూ.22 వేల గరిష్ఠ ధర లభించగా.. ప్రస్తుతం రూ.18,700 జెండాపాటకు చేరుకుంది. వ్యాపారులు నాణ్యతను బట్టి రూ.15 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఈ లెక్కన సీజన్ ప్రారంభంతో పోల్చుకుంటే ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.5 వేల వరకు నష్టపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**రెండు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి..**

మిర్చి ధరల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒకే పరిస్థితి కనిపిస్తోంది. ఖమ్మం మార్కెట్‌లో బుధవారం తేజా రకం మిర్చికి ఒక్కరోజే రూ.1,000 ధర పడిపోయింది. మార్కెట్‌లో క్వింటాల్ డీలక్స్ క్వాలిటీ మిర్చికి రూ.18,700 జెండాపాట పలుకగా మిగితా రకాలను వ్యాపారులు నాణ్యతను బట్టి క్వింటాల్ రూ.11 వేల నుంచి రూ.16,500 వరకు కొనుగోలు చేశారు. ముందురోజు క్వింటాల్ రూ.19,500 పలికిన మిర్చి ధర బుధవారం ఒక్కసారిగా రూ.1,000 తగ్గింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్వింటాల్ తేజా మిర్చి రూ.18,600 జెండాపాట నిర్ణయించగా, గుంటూరు మార్కెట్‌లో క్వింటాల్ రూ.19 వేలు, కర్నూలులో గరిష్ఠంగా రూ.14,519 పలికింది. కర్నూలు జిల్లాలోని ఆదోని మార్కెట్‌లో గరిష్ఠంగా రూ.12,101 లభించగా సగటు ధర రూ.8,001 పలికింది. ఈ నేపథ్యంలోనే రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటకు గిట్టుబాటు ధరలు దక్కకపోవడంతో మళ్లీ అప్పుల పాలవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నాణ్యత తగ్గిన మూడో కోత పంట..**

మార్కెట్‌లో మిర్చి ధరలు ఇంత భారీస్థాయిలో తగ్గడానికి పంట నాణ్యత తగ్గడమే కారణమని వ్యాపారులు చెబుతున్నారు. మిర్చి పంటపై సీజన్ ప్రారంభంలో తామర పురుగు విజృంభించగా, కాత పూత దశలో మిచౌంగ్ తుఫాన్‌తో పంట దెబ్బతిన్నది. మరోవైపు పంట ద్వితీయార్ధంలో తీవ్ర సాగునీటి ఎద్దడి నెలకొనడంతో దిగుబడులు, పంట నాణ్యతపై ప్రభావం చూపింది. ప్రస్తుతం మార్కెట్‌కు వస్తున్న మూడో కోత కాయలకు చైనా, సింగపూర్, మలేసియా తదితర దేశాలు ఆర్డర్లు తీసుకోవడం లేదు. అక్కడ డిమాండ్ లేకపోవడంతోనే ధరలు దిగొస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఖమ్మం పరిసరాల్లో ఉన్న ముదిగొండ, మన్నెగూడెం గ్రామాల వద్ద ఉన్న చైనాకు చెందిన (మిర్చి నుంచి ఆయిల్ తీసే) ఫ్యాక్టరీలు సైతం ఈ ఏడాది తెరవకపోవడంతో మిర్చి ధరలపై ప్రభావం చూపిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రైతులు కోల్డ్ స్టోరేజీల్లో తమ పంటను నిల్వ చేయడానికి మొగ్గు చూపుతున్నారు.

# ప్రతి గ్రామంలో బ్రహ్మరథం పడుతున్న ఆలూరు నియోజకవర్గం ప్రజలు





**-/దేవనకొండ:** ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి కి మరియు ఎంపీ అభ్యర్థి బివై రామయ్య కి Jcs కన్వీనర్& అబ్జర్వర్ తెర్నకల్ సురేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన దేవనకొండ మండల స్థానిక నాయకులు ప్రజలు వైఎస్సార్సీపీ కార్యకర్తల హర్షద్వానాలతో డప్పు వాయిద్యాలతో కోలాహలంగా వైఎస్సార్సీపీ కార్యాలయ ప్రారంభోత్సవం దేవనకొండ మండలం ఓబులాపురం, జిల్లేడు బుడకల, మాదపురం గ్రామాలలో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించిన బుసినే విరుపాక్షి మరియు ఎంపీ అభ్యర్థి బివై రామయ్య ఆలూరు నియోజకవర్గ అబ్జర్వర్ సురేందర్ రెడ్డి

ఆలూరు నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఓ వ్యక్తి ఎలాంటి స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు స్వచ్ఛమైన సేవలు అందిస్తే.. ఆ ప్రజలు ఆ నాయకుడిని గుండెల్లో పెట్టుకొని ఆదరిస్తారన్న బుసినే విరుపాక్షి

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని జరిగిన అభివృద్ధి, సంక్షేమం కళ్ళ ముందు కనిపిస్తుందన్న బుసినే విరుపాక్షి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించిన బుసినే విరుపాక్షి నిరంతరం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి అండగా నిలవాలని కోరిన బుసినే విరుపాక్షి

ఈ అభివృద్ధి, సంక్షేమం ఇంకా రెట్టింపు కావాలంటే జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి తనను మరియు ఎంపీ అభ్యర్థి బివై రామయ్య గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన బుసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ టపల్ శ్రీనివాస్ ఎంపీపీలు లుముంబా ప్రేమ్ నాథ్ రెడ్డి దివాకర్ నాయుడు గారు నియోజకవర్గ స్థాయి నేతలు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమాలకు అవినీతికి అడ్డగా మారిన దేవనకొండ లోక్ సత్తా పార్టీ కార్యాలయం

- దేవనకొండ గ్రామం నడిబొడ్డున పేకాట స్థావరం.
- నిఘా పెట్టి పేకాట స్థావరంలో పై దాడి చేసిన పోలీసులు.
- పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో పేకాట స్థావరం.
- లోక్ సత్తా పార్టీ కార్యాలయం అయితే ఎవరికి అనుమానం రాదా...!
- పార్టీలోని నాయకులకు తెలియకుండానే ఇదంతా జరుగుతుందా..?



**-/దేవనకొండ:** కర్నూలు జిల్లా దేవనకొండ మండల కేంద్రం లో ఉన్న లోక్ సత్తా పార్టీ కార్యాలయం లో కొన్ని రోజుల నుండి అసాంఘిక కార్యక్రమాలకు, పాల్పడుతున్నట్లు తెలుసుకున్న దేవనకొండ సిఐ శ్రీనివాసులు లోక్ సత్తా పార్టీ కార్యాలయం పై నిఘా ఉంచి పేకాట ఆడుతున్న కొందరిని దాదాపుగా 8 మంది పైగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం.

లోక్ సత్తా పార్టీని జయప్రకాష్ నారాయణ పార్టీ అంటే ఎన్నో విలువలతో ఉండాలని సివిల్స్ సర్వీస్ కు సైతం రాజీనామా చేసి నీతి గా నిజాయితీగా పార్టీ నడపాలి అనుకున్న సిద్ధాంతాలను తుంగలోకి తొక్కిన దేవనకొండ లోక్ సత్తా పార్టీ నాయకులు పార్టీ ఆఫీస్ అయితే ఎవరికి అనుమానం రాదు అని కొన్ని రోజుల నుండి పార్టీ ఆఫీసు లో అసాంఘిక కార్యక్రమాలు కు పాల్పడుతున్నట్లు దేవనకొండ మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నా విషయం దేవనకొండ పోలీసులు తెలుసుకున్నారు లోక్ సత్తా పార్టీ ఆఫీసును పేకాట స్థావరంగా మార్చిన పార్టీలో పనిచేస్తున్న నాయకులకు తెలియకుండా ఇదంతా జరుగుతుందా అని గ్రామస్తులు గుసగుసలు ఏదేమైనా దేవనకొండ పోలీస్ స్టేషన్ కు కూతవీడు దూరంలో గ్రామం నడిబొడ్డున పేకాట స్థావరంగా లోక్ సత్తా పార్టీ ఆఫీసును మార్చిన వారిపై పోలీసులు నిగా ఉంచి పేకాట స్థావరంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పవన్ కల్యాణ్ కు తీవ్ర జ్వరం.. హైదరాబాద్ కు పయనం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెనాలి పర్యటన రద్దయింది. తెనాలిలో నిర్వహించాల్సిన రోడ్ షో, బహిరంగ సభను జనసేన రద్దు చేసింది. పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురికావడమే దీనికి కారణం. ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. పిఠాపురంలో మండుటెండలో ప్రచారాన్ని నిర్వహించిన పవన్ అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న ఆయన... చికిత్స కోసం హైదరాబాద్ కు పయనమయ్యారు. దీంతో, ఆయన ప్రచారానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈరోజు తెనాలితో పాటు, రేపు నెల్లిమర్లలో జరగాల్సిన పర్యటన కూడా వాయిదా పడింది.

## వాలంటీర్లు పెన్షన్ ఇవ్వకూడదన్న ఈసీ ఆదేశాలను సవాల్ చేస్తూ పిటిషన్.. కొట్టేసిన ఏపీ హైకోర్టు

ఎన్నికల నేపథ్యంలో అన్ని కార్యకలాపాల నుంచి ఏపీ వాలంటీర్లను ఎన్నికల సంఘం దూరంగా ఉంచిన సంగతి తెలిసిందే. ఎన్నికల ప్రక్రియలో వాలంటీర్లు పాల్గొనరాదని ఈసీ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. పెన్షన్లను కూడా వాలంటీర్లు ఇవ్వడానికి వీల్లేదని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, వాలంటీర్లు పింఛన్లు ఇవ్వకుండా కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. గుంటూరుకు చెందిన ఓ మహిళ ఈ పిటిషన్ వేశారు. వాలంటీర్లు ఇంటికి వచ్చి పెన్షన్లు ఇవ్వకపోతే పెన్షనర్లు చాలా ఇబ్బంది పడతారని పిటిషన్ లో ఆమె పేర్కొన్నారు. ఈ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. వాలంటీర్ల విషయంలో ఈసీ చర్యలను హైకోర్టు సమర్థించింది. పెన్షన్లు వేరే మార్గాల్లో అందించాలంటూ కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు పిటిషన్ ను కొట్టేస్తున్నట్టు తెలిపింది. మరోవైపు పింఛన్ దారులు సచివాలయాల వద్ద ఎండలో పడిగాపులు కాస్తున్నారు. తాగునీరు, నీడ లేక ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని పలు మండలాల్లో ఇంకా పింఛన్ పంపిణీ ప్రారంభం కాలేదు. పింఛన్లు రేపు ఇస్తామని పలు చోట్ల అధికారులు చెపుతున్నారు.

## చంద్రబాబుకు పేదలపై ఇప్పుడు ప్రేమ పుట్టుకొచ్చిందా?

పెన్షన్ల వ్యవహారం ఏపీలో రాజకీయ జ్వాలలు రగిల్చింది. ఎన్నికల వేళ విపక్ష టీడీపీ, అధికార వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. తాజాగా, మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం ఏర్పాటు చేసి, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుపై ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇన్నాళ్లకు పేదలపై ప్రేమ పుట్టుకొచ్చిందా? అని మండిపడ్డారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని ఇప్పుడు చెబుతున్నారని, వైసీపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్న చంద్రబాబు, ఈ 1.60 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఎక్కడి నుంచి వచ్చారో చెప్పాలని పేర్ని నాని నిలదీశారు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్న పాపిష్టి నోళ్లతోనే 1.60 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్టు చెప్పకనే చెప్పారని విమర్శించారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు పసుపు-కుంకుమ పేరుతో డబ్బులు ఇచ్చినా, జన్మభూమి కమిటీలతో రైతులకు డబ్బులు ఇచ్చినా తాము అడ్డుకోలేదని, ఈసీకి ఫిర్యాదు చేయలేదని పేర్ని నాని వెల్లడించారు. కానీ ఇప్పుడు ఎన్నికల సంఘం వద్ద భారీ ఉపన్యాసాలు ఇస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంపై నిందలు వేయడానికి చంద్రబాబుకు సిగ్గుండాలి అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం 58 నెలలుగా ఇంటికెళ్లి పెన్షన్లు అందించిందని, ఈ రెండు నెలలు పెన్షన్లు ఆపినందువల్ల లబ్ధిదారుల్లో జగన్ పై అభిమానమేమీ తగ్గిపోదని పేర్ని నాని స్పష్టం చేశారు. పెన్షన్లు ఆపాలన్న దౌర్భాగ్యపు ఆలోచన వచ్చినవారికి వృద్ధుల ఉసురు తగలకపోదు అని శాపనార్థాలు పెట్టారు.

## మంత్రి కొండా సురేఖతో పాటు మరో ఇద్దరికి కేటీఆర్ లీగల్ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

సీఎం అయినా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తనకు ఏ హీరోయిన్ తో సంబంధం లేదని... వాళ్ల ఫోన్లు ట్యాప్ చేయించాల్సిన కర్మ తనకు లేదని అన్నారు.

## ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకం.. సీటును గెలుచుకుందాం

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బీజేపీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందన్నారు. ఇదే అదనుగా అందరం కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజల్లో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో మన పథకాలే ప్రచారాస్త్రాలుగా విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు.మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంఛార్జ్‌లు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్‌కు ఓటేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## అవినీతిపరులను వదిలేది లేదు... వారికి జైలు లేదా బెయిల్ రెండే ఆప్షన్స్

- మొదటి పేజి తరువాయి

దీనిని యావత్ దేశం చూస్తోందన్నారు. కానీ బీజేపీ కార్యకర్తలు నిర్భయంగా వారిని శాంతియుతంగా ఎదుర్కొంటున్నారని ప్రశంసించారు. అవినీతిపరులంతా ఏకమై కూటమిగా ఏర్పడ్డారని ఆరోపించారు. వారు నిత్యం మోదీని దూషిస్తూనే ఉంటారని విమర్శలు గుప్పించారు. అయినప్పటికీ అవినీతిపై చర్యలు తీసుకోవడం ఆగదని హెచ్చరించారు. అవినీతిపరులకు జైలు లేదా బెయిల్ అనే రెండు ఆప్షన్లు మాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. బెంగాల్‌లో ఎన్నికల సమయంలో హింస అతిపెద్ద సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం ప్రజల భద్రత కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. బెంగాల్‌లో మనం ప్రతి ఓటరు ఇంటికి చేరుకొని... వారు నిర్భయంగా ఓటు వేసేలా చూడాలన్నారు. ప్రతి ఎన్నికల్లో హింస ద్వారా బీజేపీని ఆపేందుకు టీఎంసీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా బెంగాల్ బీజేపీ కార్యకర్తలు ఎలా శాంతియుతంగా ముందుకు వెళ్తున్నారో యావత్ దేశం గమనిస్తోందన్నారు. ఈసారి ఎక్కువ సీట్లు బీజేపీ గెలవడం ఖాయమన్నారు.

## ఉపాధి హామీ పనులనునీడ్స్ స్వచంద సంస్థ అధ్యక్షులు కానుగాంటి శ్రీ శైలం సందర్శించారు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :మోటకొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామంలో భాను బావి చెరువు గ్రామపంచాయతీ ఆవరణలో తోట బాబి బచ్చే చిన్న ఐలయ్య పొలంలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పనులను నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కాను గంటి శ్రీశైలం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో పని దొరకని నిరుపేదలకు ఉపాధి హామీ గొప్పవరం అని ఆయన అన్నారు ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం ఎండ తీవ్రత నుండి కాపాడేందుకు టెంట్లను అలాగే పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను ప్రభుత్వం త్వరగా చెల్లించాలని అన్నారు పార గడ్డ పార పాత పద్ధతిలో డబ్బులు చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మేటి ఎండి కరీం పగిళ్ల ప్రసన్న కుమార్ రెడ్డి బచ్చేపర్వతాలు బచ్చే శ్రీను మల్లమ్మ యాదమ్మ బిక్షపతి సుగుణమ్మ దుర్గమ్మ ఎల్లమ్మ చంద్రకళ ఇందిరమ్మ మహేశ్వరి కళ్యాణి ఆఫీసర్ వినోద సరిత చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## జవాబు పత్రాల మూల్యాంకనానికి చేరుకుంటున్న ఎగ్జామినర్లు




సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 03:పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రానికి బుధవారం ఎగ్జామినర్లు చేరుకుంటున్నారు.పట్టణ శివారులోని దివ్యబాల హైస్కూల్లో ఈరోజు నుండి 11 వరకు స్పాట్ వాల్యుయేషన్ జరగనుంది.9 రోజుల వ్యవధిలో 1,48,000 జవాబు పత్రాలను దిద్ద నున్నారు.పత్రాలను దిద్దేందుకు 600 అసిస్టెంట్ ఎగ్జామినర్లను,200 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు.ప్రతిరోజు ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్కు 40 పేపర్లు దిద్దేందుకు ఇవ్వనున్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఏలు మంజూరు చేయాలి



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ . ఇప్పటికే నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఐదవ డిఏ గడువు కూడా సమీపిస్తున్నది.కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డిఏలు మంజూరు చేయాలని విశ్రాంత ఉద్యోగులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం బుధవారం పట్టణంలోని జవహర్ నగర్ లో గల సంఘ కార్యాలయ భవనంలో కేశవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా సంఘ అసోసియేట్ అధ్యక్షుడు వి.చెంచిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ కమీషన్ అనుమతితో డిఏలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని కోరారు.మార్చి నెలనుండి ఉద్యోగ విరమణలు ప్రారంభమయ్యాయని రిటైరయిన వారికి రావలసిన బకాయిలు తక్షణమే అందచేయాలని కోరారు.

బుధవారం జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు సంఘ నాయకులు ఏయస్.ప్రకాశరావు, బూరుగు దాసు,సాంబశివరెడ్డి, వాణి,కమల కుమారి,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో నా బిడ్డను ఆదుకోండి .


● బిడ్డను బ్రతికించుకోవడం కోసం దాతల సహకారం కోసం ఎదురుచూపు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ లాల్ మహమ్మద్ తల్లి షేక్ జాన్బి కూతురు నజీమా విద్యార్థి రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చేయించుకుంటుంది మరోవైపు కిడ్నీ సమస్యలతో బాధపడుతూ థైరాయిడ్ సమస్య ఎక్కువగా ఉండటంతో పరిస్థితి విషమించిద్దని అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు హైదరాబాదులో చూంచుకోవాలని సూచించడం జరిగింది. కూలి పని చేసుకుని రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆ నిరుపేద కుటుంబం దగ్గర జేబులో చిల్లు గవ్వగూడా లేకుండా ఉంది బిడ్డను బతికించుకోవడం కోసం దాతల సహకారాన్ని అర్జస్తున్నారు ఆ కుటుంబం మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందించాలని ఆ బిడ్డ తల్లిదండ్రులు కోరుతున్నారు. ఫోన్ పే గూగుల్ పే నెంబర్:7386762837 కు సహాయం అందించాలని బిడ్డను బ్రతికించుకొనుటకు మీ యొక్క సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం......





● కొడారి వెంకటేష్..సామాజిక కార్యకర్త

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 03:భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు.బుధవారం భువనగిరి అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద నిర్వహించిన దొడ్డి కొమురయ్య 97 వ జయంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి నిజాం నవాబు ఏర్పాటు చేసుకున్న రాజాకార్ ప్రైవేటు సైన్యం,దొరలు,జామీందారుల ఆగడాలకు వ్యతిరేకంగా చేపట్టిన శాంతియుత రైతాంగ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య పై రజాకార్లు కాల్పులు జరిపి ఆయన ప్రాణాలు బలిగొన్నారని ఆయన తెలిపారు.ఆ తరువాత తెలంగాణలో గుప్తల సంఘం, సాయుధ పోరాట సంఘాలు ఏర్పడి తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేసి రజాకార్ల నుండి విముక్తి కల్గించారని ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కూడా శాంతియుతంగా జరుగుతున్న సమయంలో కాసోజు శ్రీకాంత్ చారి మరణంతో తీవ్ర రూపం దాల్చిందని ఆయన అన్నారు. తొలి అమరుల స్ఫూర్తితో ప్రజలు పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని ఆయన అన్నారు.నేటి యువత తొలి అమరులైన దొడ్డి కొమురయ్య, కాసోజు శ్రీకాంత్ చారిల జీవిత చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేసి, భవిష్యత్తు తరాలకు అందించటానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్,యాదవ సంఘం జిల్లా నాయకులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్, గుండె బోయిన వీరేష్ యాదవ్, పర్వతం కృష్ణ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, బద్దుల అశోక్ యాదవ్, శ్రీ రాం శరత్ యాదవ్ ,రాసాల రణధీర్ యాదవ్, మాదరబోయిన నరేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్ కందుల విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ గారి 97 వ జయంతి వేడుకలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 3.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో కంకల కిష్టయ్య ఎమ్మె లింగస్వామి చిర్ర చందు బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న జూకంటి నరసింహ బుగ్గ బీరప్ప ఎమ్మె మల్లేశం వెలిజాల రమేష్ సాయి యాదగిరి రేగు సాయిలు దయ్యాల వెంకటేష్ దయ్యాల వీరస్వామి కంకల శ్రీనివాస్ మల్ల వెంకటేశం బుగ్గ ఉదయ్ రేగు మల్లికార్జున్ కౌడే వెంకటేశం కౌడే కృష్ణ ఎమ్మె చిన్న లింగస్వామి ఎమ్మె నవీన్ కౌడే శివ దయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన తల్లాడ ఎస్సై కొండలరావు



ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 3 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్లు, తదితర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎక్కడ నుంచి వస్తున్నారు.. వాటికి సంబంధించిన బిల్లులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తీసుకెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కానిస్టేబుల్ మల్లిఖార్జున్, రంజింత్, సిబ్బంది ఉన్నారు.

## ప్రజలు పాపాల నుండి విముక్తి పొంది స్వస్థతలోకి రావాలి

వినోభానగర్ ఆరాధనలో పాస్టర్ శ్యామ్ పాల్





ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 3 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )

ప్రజలు పాపాల నుండి విముక్తి పొంది స్వస్థతలోకి రావాలంటే యేసుక్రీస్తుకు లోబడి ఉండాలని మణుగూరు ఫాస్టర్ శ్యామ్ పాల్ అన్నారు. మంగళవారం రాత్రి జూలూరుపాడు మండలం వినోబా నగర్ గ్రామంలో జరుగుతున్న సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగల్లో భాగంగా రెండవ రోజు ఆయన హాజరై ప్రసంగించారు. మనం చేసిన తప్పులు, పొరపాట్లు నుండి ప్రభువును నమ్ముకుని ఆయన ఆజ్ఞానుసారం నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్వేషాన్ని వీడి మంచి మార్గంలో ప్రయాణించాలని, మానవ జన్మ గొప్పదని, యేసు క్రీస్తును నమ్ముకుని మరలా తప్పులు చేయొద్దన్నారు. తొలుత పాస్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచి మంచి మార్గంలో ప్రయాణించే విధంగా సూచనలు చేయాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతో కూడిన భావాలను అలవాటు చేయాలన్నారు. రెండో రోజు ఆరాధనకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అజయ్ బాబు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ పీజీ సెంటర్ ను సందర్శించిన యూనివర్సిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:కొల్లాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ మార్క్ పోలోనియస్

పాలమూరు యూనివర్సిటీ నుంచి పీజీ సెంటర్ల డైరెక్టర్ ప్రొఫెసర్ జైపాల్ రెడ్డి బుధవారం కొల్లాపూర్ పీజీ సెంటర్ ని సందర్శించడం జరిగింది అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మార్క్ పోలోనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాక్ గుర్తింపుకు సంబంధించిన విలువైన సూచనలను అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మరియు అధ్యాపకులతో ప్రొఫెసర్ జైపాల్ రెడ్డి పలు విషయాలపై వారితో ముచ్చటించారు. మంచి న్యాక్ గుర్తింపు లభిస్తే యూనివర్సిటీ కి మరియు పిజి సెంటర్లకు మంచి నిధులు చేకూరుతాయి అనీ ఆయన అన్నారు కాబట్టి మంచి గుర్తింపు కోసం కృషి చేయండి అని ఆయన వారికి సూచించడం జరిగింది అనంతరం విద్యార్థులు అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొనడం జరిగింది



## ఎండ తీవ్రత పై జాగ్రత్తలు తీసుకోండి : డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్

సికె న్యూస్ ప్రతినిధి:వేసవి కాలపు రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈరోజు గార్ల మండల పరిధిలో మండల వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో గార్ల ఎం ఆర్ ఓ కార్యాలయంలో అత్యవసర టాస్క్ ఫోర్స్ మీటింగ్ ను జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మెరకు వైద్య శాఖ, రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయ మీటింగ్ నిర్వహించటం జరిగింది. డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ గారు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నదువనలన ఉదయము 11 నుండీ సాయంత్రము 4 వరకు ప్రజలూ అనవసరంగా బయటకు వెళ్లకూడదని సూచించారూ . అత్యవసర పరిస్థితులలో బయటకు వెళ్ళాల్సి వస్తె తెల్లని కాటన్ దుస్తులను ధరించి, తల మీద క్యాప్ పెట్టుకోవాలి, గొడుగు వాడాలన్నారు, నిత్యము మంచి నీళ్లను, పండ్ల రసాలు , ఉప్పు కలిపిన మజ్జిగ, ఓ ఆర్ ఎస్ వంటి పనియాలను సేవించాలన్నారు,

వడదెబ్బకు గురైన వెంటనే చల్లని ప్రదేశాలకు తరలించి, తడి గుడ్డతో శరీరాన్ని తుడిచి, చల్లటి ఫ్యాన్ గాలికి ఉంచాలి.

ఆరోగ్య పరిస్తితి విషమిస్తే వెంతనే అందుబాటులొ ఉండే పి హెచ్ సి లేదా సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందాలన్నారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనచేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వడ దెబ్బ వల్ల ఎవరూ ప్రాణాలను కోల్పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు

ఏదైనా అత్యవసర వైద్య సహాయం కొరకు 108 /100 కి సంప్రదించాలని కొరారు.



ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ రవీందర్ గారు, ఎస్ ఐ జీనత్ కుమార్, డి ఎం ర్ ఓ సుధాకర్ నాయక్, డా, అనిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.

● రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఎల్బీనగర్ ఏసిపి, ఇన్స్పెక్టర్లతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని ఆయా స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం



చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన సంఘం ప్రతినిధులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు ఎం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తమ దైన పాత్ర పోషించిన దొడ్డి కొమురయ్య గారి ఆశయాలను సాధించాలని భావి తరాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య, మాజీ అధ్యక్షులు కోరే కనకయ్య, కార్యదర్శి మజ్జిగ శ్రీశైలం, నాయకులు మల్ల బీరయ్య,మజ్జిగ వెంకన్న, కోరే మల్లేశం, మల్ల క్రాంతి, కోరే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ యూనియన్ నూతన అధ్యక్షునిగా పెద్దే జుల. ఉమామహేశ్వరరావు (సత్య టైలర్).



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** స్థానిక కళాభారతి లో బుధవారం టైలర్స్ యూనియన్ తరపున ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

ఈ ఎన్నికల లో ప్రత్యర్థి చారి పై అధిక మెజారిటీతో పెద్దజాల ఉమామహేశ్వర రావు సత్య టైలర్ అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు.

ఈ క్రమంలో ఉమామహేశ్వర మాట్లాడుతూ ప్రతి ఒక్క టైలర్ కుటుంబానికి అండగా ఉంటూ వారి అభివృద్ధి కోసం తోడ్పడుతానని ఎల్లవేళలా టైలర్ల సంక్షేమం కోసం సిద్ధంగా ఉంటానని ఇంతటి గొప్ప విజయాన్ని చేకూర్చిన తోటి టైలర్స్ కు ధన్యవాదములు తెలియజేశారు.

# ఏప్రిల్ నెల అంటే ఏప్రిల్ 'ఫూల్' నెల కాదు మహనీయులు పుట్టిన నెల ఏప్రిల్ నెల

● సీనియర్ జర్నలిస్ట్ అంబాల విష్ణు



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** సభ్య సమాజంలో ఏప్రిల్ నెల వస్తుంది అంటే సమాజంలో ఇలా మొదలవుతుంది పిల్లలు పెద్దలు ఎవడో చెప్పినట్లు ఏప్రిల్ ఫూల్ అనే అంటారు. ఎందుకు అసలు ఎవరికైనా తెలుసా? ఏప్రిల్ నెల ఫూల్ ఎట్లా అయితది,దీనికి ఏమైనా చరిత్ర ఆధారాలు ఉన్నాయా? ఈనెల భారతదేశానికి గొప్ప నాయకులను ఆదరించిన ఉత్తమమైన నెల, భారతదేశానికి పండగ నెల ఎలానో చూద్దాం. ఈనెల అంటరానితనం విపక్షాలపై అల్లు పెరగని పోరాటం చేసి అస్తిత్వం ఉద్యమాలకు దిశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించిన నెల. ఈ నెల సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలు పెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర యోధుల భారతదేశ ఉప ప్రధాని పరిపాలన అధ్యక్షుడు అగ్రవర్ణ అధిపత్య ఆగడాలను ధిక్కరించిన భారత స్వప్నం నిమ్న వర్గాలకు అభ్యున్నతికి పోరాటం చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జన్మించిన నెల. ఈ నెల అక్షరం కొందరిది కాదు అక్షర జ్ఞానం అందరిదీ కావాలని ఆకాంక్షించిన ఆచరించిన భారతదేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు. కనీస మానవ హక్కులు లేకుండా జీవిస్తున్న శుద్ధులకు అతి శూదులకు పాఠశాలలు వసతి గృహాలు స్థాపించిన విద్య దాత,మహిళలు చదువుకుంటే దేశానికి వెలుగువుతారని భావించి భార్యనే మొట్టమొదటి ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దిన గొప్ప సంఘ సంస్కర్త, ధర్మ శాస్త్రాలు వేదాలు పురాణాలు వాస్తవికతను ప్రశ్నించి. బ్రాహ్మణిజానికి సవాలుగా మారిన గొప్ప హేతువాది, సత్యాన్ని సత్యం గాని అసత్యాన్ని అసత్యంగాను తెలుసుకోవడమే నిజమైన విద్య అని చెప్పి సత్య బోధిక్ సమాజంను ఏర్పాటుచేసిన దార్శనీకుడు, పూనా పట్టణంలో 11 లక్షల మంది సమీక్షంలో మహాత్మా అని గౌరవించబడిన మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించిన నెల. ఇంత గొప్ప మహనీయులు జన్మించిన నెల ఏప్రిల్ ఫూల్ ఎలా అవుతుంది! ఆధునిక భారతదేశంలో ఉన్న ఓ యువతీ యువకుల్లారా మన బతుకులను వెలుగు నింపిన మహా మహనీయులను జన్మించిన నెలను ఒక పండుగలాగా జరుపుకుందాం మహనీయుల ఆశయాల సాధన నెలగా జరుపుకుందాం. సీనియర్ జర్నలిస్ట్ అంబాల విష్ణు

## నృసింహ సేవా వాహినికి ఐటిసి పిఎస్ పిడి యూనిట్ భద్రాచలం సహకారం.....

● నృసింహ సేవా వాహినికి ప్రముఖుల ప్రశంసలు ......



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,**

భద్రాచలం : భద్రాద్రి దివ్య క్షేత్రం లో రామ దర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహుని దర్శనం కొరకు వస్తున్న భక్తులకు ప్రతి నిత్యం కొన్ని వందల మందికి అన్నార్తిని తీరుస్తున్న నృసింహ సేవా వాహినికి, గత రెండు సంవత్సరాలనుండి తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నది ఐటీసీ పి ఎస్ పి డి భద్రాచలం .అందులో భాగంగానే ఈరోజు నృసింహ సేవా వాహిని నిత్యాన్న ప్రసాద నిలయానికి ఐదు క్వింటాల్ బియ్యం అందించి నృసింహ సేవా వాహిని చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నృసింహ సేవా వాహిని ట్రస్టీ శ్రీధర్ స్వామి మాట్లాడుతూ మానవత్వం తో ఎన్నో సేవలు చేస్తున్న ఐటీసీ పిఎస్ పిడి యాజమాన్యం ఈరోజు నృసింహ సేవా వాహిని అన్న ప్రసాద నిలయానికి బియ్యం అందించి సహకారం అందించడం చాలా ఆనందం గా ఉన్నదని అన్నారు. మున్ముందు ఇంకా సేవలని విస్తృతం చేయనున్నామని భవిష్యత్తు లో తమ వంతు సహకారం అందిస్తే మన్యం లో ఇంకా ఎన్నో సేవలు చేసే అవకాశం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఐటీసీ పిఎస్ పి డి యూనిట్ భద్రాచలం వారు చెంగల్ రావు,భాను, విష్ణు, శ్రీరామ్ రెడ్డి శ్రీనృసింహ నిత్యాన్నప్రసాద కమిటీ, నృసింహ సేవా వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** బుధవారం నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించారు . బార్ అధ్యక్షుడుగా లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా తోట మల్లేశ్వరరావు , జనరల్ సెక్రటరీగా ఎమ్మెస్సార్ రవిచంద్ర, జాయింట్ సెక్రటరీగా సందుపట్ల ప్రవీణ్ , ట్రెజరర్ గా అరకల కరుణాకర్, లైబ్రరీ సెక్రెటరీగా ఎండీ సాధిక్ పాష , గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దూదిపాల రవికుమార్, లేడీ రెప్రజెంటేటివ్ గా నల్లమల ప్రతిభ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కలిగించిన సీనియర్,మహిళ, జూనియర్ న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, తనకు ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతతో బార్ అభివృద్ధికి సమిష్టిగా పాటు పడతానని తెలియజేశారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 03,** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ప్రసాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్ రంగారావు ను బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ మరియు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ మార్చి 31వ తేదీతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.

గత 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఏఎస్సై ప్రసాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ రంగా రావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతి ఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైలు నరేష్,మదార్ మరియు జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య గారి ఆశయాలను సాధించాలి...

● ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

● దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...




**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 03:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జనగామ జిల్లాలోని తన సొంత కడివెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పులా మాలవేసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళు లర్పించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిని డప్పు డోళ్ల తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు ఆజ్యం పోసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని,భూమి,భుక్తికోసం.. వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని కీర్తించారు. 1927 ఏప్రిల్ 3న జన్మించిన రైతాంగ వీరుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో యాదవ వంశంలో దొడ్డి కొమురయ్య జన్మించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమరయ్య గారిని అన్నారు. బానిసత్వాన్ని నిర్మూలించేందుకు గ్రామగ్రామానా సమావేశాలు పెట్టి ప్రజల్ని ఏకం చేశారన్నారు. దొడ్డికొమురయ్య గారి చిత్రం యువతకు ఆదర్శం కావాలన్నారు.


## విజయ్ గాంధీని పరామర్శించిన బలరాముడు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** బూర్గంపాహాడ్ గత 10 రోజులుగా తీవ్ర జ్వరం కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూర్గంపాహాడ్ మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీని నేడు నియోజకవర్గ పర్యటన నిమిత్తమై విచ్చేసిన మాజీ కేంద్రమంత్రి వర్యులు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి,పెద్దలు పోరిక బలరాం నాయక్ వారి స్వగృహానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకునరు . ఈ సందర్భంగా మొదటిసారి వారింటికి విచ్చేసిన పెద్దలు బలరాం నాయక్ ని శాలువాతో సత్కరించి ఆత్మీయ కృతజ్ఞతలు తెలియజేసిన విజయ్ గాంధీ..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - మంత్రి తుమ్మల.

**సి కే న్యూస్ :** స్థానిక సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన విద్యా భారతి సత్యనారాయణ కుమార్తె వివాహ మహోత్సవంలో వదువరులును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీర్వదించినరు.



## జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శిలకు ఘన సన్మానం..



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 03 :** జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా కుక్క దూవ్వ కృష్ణ, లైబ్రరీ కార్యదర్శిగా ఎన్నికైన గడ్డం శ్రీనివాస్ లను ఎస్ఎల్ఎన్ఎస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.పాండురంగం మాట్లాడుతూ తమతో వాకింగ్ చేసే స్నేహితులు బార్ అసోసియేషన్ లో కీలక పదవులకు ఎన్నిక కావడంపై సంతోషంగా ఉందన్నారు. మునుముందు ఇంకా పెద్ద పెద్ద పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గోనూరు శ్రీనివాస్, ఎం.కృష్ణంరాజు, చిరంజీవి,బి.వెంకటేష్,ఎ.మహేష్,ఎన్.శశికిరణ్,జీ.నివాస్,జి. సచిన్, ఎం.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిది.

- ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తా.
- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యం.
- తాగు, సాగునీరు, రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- పాల్వంచ పట్టణ ప్రాంతాల్లో విస్తృత పర్యటన.
- అడుగడుగున కూనంనేనికి జన నీరాజనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** పాల్వంచ: నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిదిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు, కుంటినాగుల గూడెం, వికలాంగుల కాలనీ, జయమ్మ కాలనీ, వెంగళరావు కాలనీ, బొల్లోరుగూడెం, టీచర్స్ కాలనీ, శ్రీనగర్ కాలనీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నన్ను నమ్మి అసాధారణ మెజారిటీ ఇచ్చి శాసన సభ్యుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో ప్రతి పల్లెలో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు త్రాగు సాగునీరు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రచించి ఉన్నామని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. పలు వార్డులలోని ప్రజలు కూనంనేనిని శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమలి సాయిబాబా, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, చెరుకూరి శేఖర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, ముత్యాల కిరణ్, వైఎస్ గిరి, సత్యనారయణ, జకరయ్య, %ంె% పాషా, ఆదినారాయణ, అప్సర్, లక్ష్మి, ప్రసాద్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి గెలిపించుకోవలసిన బాధ్యత మన అందరిది

యమ్ యల్ ఏ బాలినేని శ్రీనివాసులురెడ్డి



**03 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**మంగళవారం ఒంగోలు కార్పొరేషన్ పరిధి లోని స్థానిక 17వ డివిజన్ పెళ్లూరు గ్రామంలో మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు శాసనసభ్యులైనా బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేస్తూ ఆ మిగిలిన పనులన్నీ పూర్తి చేయడానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా గౌరవనీయులు మన ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్ను కోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు టౌన్ అధ్యక్షులు, మరియు స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు వాసన్న అభిమానులు పాల్గొన్నారు.

## జనం కోసం జనార్ధన్ కార్యక్రమం



**03 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)**
మంగళవారం ఒంగోలు నగరంలోని 20వ డివిజన్ (భాగ్యనగర్ ) నందు జనం కోసం జనార్దన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు,డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమం లో మాగుంట రాఘవరెడ్డి, షేక్ రియాజ్,యోగయ్య యాదవ్,పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి,కామేపల్లి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరావు,బండారు మాధన్,జూటూరి కృష్ణ ,డివిజన్ అధ్యక్షులు బోయపాటి హరిబాబు, మూలగా రమేష్,కేశన శేషమ్మ,నల్లూరి అశోక్,తన్నీరు వాసు,టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....






**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 03:**జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే గారు తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు వడదెబ్బ నివారణ భాగంగా గ్రామ స్థాయిలో పనిచేసే ఆశా,ఆరోగ్య సిబ్బందికి ఎంతవరకు అవగాహణ కలిగించారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆశా కార్యకర్త వద్ద 100 ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, ఏ.ఎన్.ఏం. %దీ% వద్ద 300 ప్యాకేట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 500 ప్యాకెట్లు స్టాక్ ఉండేలా చూడాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఇంకా స్టాక్ అవసరముంటే జిల్లా స్టోరుకు ఇండెంటు పెట్టి తెప్పించుకోవాలన్నారు. ఓ.ఆర్.ఎస్. పాకెట్లు అందరికీ కాకుండా డీహైడ్రేషన్ లక్షణలు ఉన్నవారికి మాత్రమే ఇవ్వాలన్నారు. ప్రజలు బయటకు వెళ్ళే ప్రదేశాలు, ఉపాధి హామీ పనుల ప్రదేశాలలో జిల్లా టీముల సహాయంతో ఎక్కువ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పాపారావు, ప్రోగ్రాం అధికారి డా. సుమన్ కళ్యాన్, ఎంపి.డి.ఓ. రాజ్యలక్ష్మి, డాక్టర్లు సుదీర్ రెడ్డి,రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్గొండ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు



**సి కె న్యూస్** ఆత్మకూరు (యం)మండలం, కూరెళ్ళ గ్రామంలోని శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామి పంక్షన్ హాల్ లో ఆత్మీయ సోదరులు, మండల బి.ఆర్.ఎస్ .వి కార్యదర్శి శ్రీ కూరెళ్ళ మణికుమార్ గారి సోదరి స్వాతిక, ప్రశాంత్ గార్ల వివాహ వేడుకకు ఆత్మీయులు ,నాయకులతో కలిసి హజ్జరై, నూతన వధూవరూలనూ అశిర్వాదించిన బి.ఆర్.ఎస్ పార్టీ నల్గొండ లిడీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో మండల బి.లిఆర్ .ఎస్.వీ పార్టీ అధ్యక్షులు , చుంచు లినాగరాజు బి.ఆర్.ఎస్ పార్టీ యువజన లివిభాగం మండల ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి గారు, మండల బి.ఆర్.ఎస్ .వి ఉపాధ్యక్షులు శ్రీ ఏనూతుల వంశీకృష్ణ గారు ఆత్మకూర్ టౌన్ యూత్ అధ్యక్షులు గడ్డం సతీష్ మండల్ కార్మిక విభాగం సెక్రటరీ జనరల్ లికదిర నవీన్ మరియు వినయ్ తదితర లినాయకులు పాల్గొన్నారు

# మన ఊరు మన శివన్న



03 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య

)తాళ్లూరు మండలం బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో మన ఊరు మన శివన్న కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించిన నారు గ్రామములో ప్రతిఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు



**03ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)** ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం పందిళ్లపల్లే సమీపంలోని టోల్ ప్లాజా వద్ద అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై మంగళవారం బేస్తవారిపేట ఎస్ఐ నర్సింహారావు వాహన తనిఖీలు నిర్వహించారు. 2024 అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లుగా ఎస్ఐ నరసింహారావు చెప్పారు. 50వేల రూపాయలకు నగదు మించి ఉంటే వాటికి ఆధారాలు చూపించాలని అలా నగదుకు ఆధారాలు చూపించకపోతే నగదును సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన: టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

**ఎల్బీనగర్, సి కె న్యూస్** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఉప్పల్ నరసింహ బస్తీలోని కుతుబ్ షాహీ ఏక్ మినార్ మసీదు వద్ద నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిధులుగా మధు యాష్కి గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో ప్రీతిపాత్రమైనదన్నారు. నియమ నిష్ఠలతో భగవంతుని ఆరాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, తెలంగాణ వర్క్ బోర్డు చైర్మన్ అజమాత్ ఉల్లా హుస్సేన్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజి వర్ధంతి...

**సి కే న్యూస్:**ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చత్రపతి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చరిత్ర విభాగం మమత అధ్వర్యంలో చత్రపతి శివాజీ వర్ధంతిని నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ..శివాజీ అందరికీ ఆదర్శ రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశం,రాజు,జై పాల్, నంద కుమార్, మల్లేశం,ముత్యాలు,రేవతి, అనురాధ ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు వారివారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి నర్సయ్య గెలుపునకు కృషి ప్రతి ఒక్కరు చేయాలి : గాడిపల్లి ఉదయ్ కుమార్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు(ఎం) : నాయకులు,కార్యకర్తలంతా తమ తమ బూత్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారి గెలుపు కోసం పని చేయాలని పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ %డ% లాబర్థి సంపర్క్ అభియాన్ మండల కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. లాబర్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొదుగుబావి గూడెం, టి రేపాక గ్రామాలలో ఫిర్ ఏక్ భార్ మోదీ సర్కార్ నినాదంతో,కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలలో లబ్దిపొందిన లబ్దిదారులను కలిసి పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ,కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ గారి ప్రభుత్వమేనని, ఈ విషయంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోసం బూత్ స్థాయి నుంచే పక్కా ప్రణాళికతో పనిచేసి భువనగిరి పార్లమెంట్ లో మెజార్టీ సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ మోర్ఛ రాష్ట్ర నాయకులు మజ్జిగ నరేష్, నాయకులు బండి ఉప్పలయ్య గౌడ్, యువ మోర్ఛ నాయకులు పిక్క పరుషరాములు, చింతల నవీన్, జిగరి అశోక్, కట్టేకొల నరేష్, బూత్ అధ్యక్షులు బబ్బురి వీరాస్వామి గౌడ్, మహిళ మోర్ఛ నాయకురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి, దేవినేని శైలజ రమేష్, బబ్బురి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్(యం) మండల కేంద్రంలోని జె.ఎ.యస్ గార్డెన్ లో

- ఆత్మీయులు శ్రీ లోడి ఐతయ్య గౌడ్ (కామునిగూడెంకి చెందిన)గారి కుమారుడు మల్లేష్, నాగమణి గార్ల వివాహ వేడుకకు ఆత్మీయులు, నాయకులతో కలిసి హజరై నూతన వధువరూలను అశిర్వాదించిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ గారు.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బీసు చందర్ గౌడ్ గారు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ గడ్డం దశరథ గారు, నాయకులు శ్రీ రాగటి మల్లేశ్ గారు , శ్రీ లోడి ఉపేందర్ గారు, శ్రీ మద్దెల సాయి రాము గారు తదితర నాయకులు పాల్గొన్నారు

# రూ.40 వేల కోట్ల సంపదతో ప్రపంచ కుబేరుల జాబితాలో చోటు.. అసలు ఎవరీ రేణుకా జగ్తియాని?

- 'ల్యాండ్‌మార్క్ గ్రూపు' చైర్‌ఉమెన్‌గా ఉన్న సంపన్నురాలు
- ఇటీవల ఫోర్బ్స్ ప్రకటించిన ప్రపంచ సంపన్నుల జాబితాలో చోటు
- భర్త మిక్కీ జగ్తియాని స్థాపించిన కంపెనీని విజయవంతంగా నడుపుతున్న రేణుకా జగ్తియాని

భారత్‌లో సంపన్నుల సంఖ్య ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. ఇటీవల ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచ సంపన్నుల జాబితాలో కొత్తగా 25 మంది భారతీయ బిలియనీర్లు అడుగుపెట్టారు. వీరిలో 4.8 బిలియన్ డాలర్ల విలువైన నికర సంపదతో రేణుకా జగ్తియానీ అనే మహిళ కూడా ఉన్నారు. దుబాయ్ వేదికగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కన్స్యూమర్ ఉత్పత్తుల కంపెనీ 'ల్యాండ్‌మార్క్ గ్రూప్'కు ఆమె చైర్‌ఉమెన్‌గా, సీఈవోగా ఉన్నారు. ఈ కంపెనీని రేణుకా జగ్తియాని భర్త మిక్కీ జగ్తియాని స్థాపించారు. అయితే గతేడాది మే నెలలో ఆయన చనిపోయిన నాటి నుంచి రేణుకా జగ్తియాని తన మార్గదర్శకత్వంలో కంపెనీని నడిపిస్తున్నారు. 50,000 మందికి పైగా మంది ఈ కంపెనీ ద్వారా ఉపాధి పొందుతున్నారు. మధ్యప్రాచ్య దేశాలు, భారత ఉపఖండం, ఆగ్నేయాసియా, ఆఫ్రికా దేశాల్లో విస్తరణ కోసం రేణుకా జగ్తియాని కృషి చేస్తున్నారు. కాగా ముంబై విశ్వవిద్యాలయం నుంచి ఆర్ట్స్ విభాగంలో ఆమె బ్యాచిలర్ డిగ్రీ చేశారు. 1993లో ల్యాండ్‌మార్క్ కంపెనీలో ఆమె అడుగుపెట్టారు. కుటుంబం విషయానికి వస్తే ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరి పేర్లు ఆర్తి, నీషా, రాహుల్. వీరు ముగ్గురూ గ్రూప్ డైరెక్టర్‌లుగా కొనసాగుతున్నారు.

**ఎన్నో అవార్డులు అందుకున్న రేణుకా..**

నిబద్ధత, అంకితభావంతో పనిచేసే రేణుకా జగ్తియానిని పలు అవార్డులు వరించాయి. జనవరి 2007లో ఏషియన్ బిజినెస్ మిడిల్ ఈస్ట్ అవార్డ్స్‌లో అత్యుత్తమ 'ఏషియన్ బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు'ను అందుకున్నారు. జనవరి 2012లో గల్ఫ్ బిజినెస్ ఇండస్ట్రీ అవార్డ్స్‌లో 'బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్', 2014లో 'వరల్డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫోరమ్ అవార్డ్స్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తగా గౌరవం పొందారు. ఇక జనవరి 2015లో ఇండియన్ సీఈవో అవార్డ్స్‌లో 'స్ట్రాటజిక్ లీడర్ ఆఫ్ ది ఇయర్'గా నిలిచారు. జనవరి



2017లో వరల్డ్ రిటైల్ కాంగ్రెస్‌లో 'హాల్ ఆఫ్ ఫేమ్'లో ఆమె పేరుని చేర్చారు. కాగా మధ్యప్రాచ్య దేశాలు, భారత ఉపఖండం, ఆగ్నేయాసియా, ఆఫ్రికా దేశాల్లో 'ల్యాండ్‌మార్క్' కంపెనీ విస్తరణ కోసం ఆమె కృషి చేస్తున్నారు.

## మూడు రాజధానుల శిబిరం ఎత్తివేసిన వైసీపీ నేతలు... లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిక


- నాలుగేళ్లుగా మందడం గ్రామంలో మూడు రాజధానుల శిబిరం
- నేటితో శిబిరం మూసివేసిన నిర్వాహకుడు గురునాథం
- గురునాథం తదితరులను లోకేశ్ వద్దకు తీసుకెళ్లిన కేశినేని చిన్ని



ఏపీ రాజధాని అమరావతే అంటూ రైతులు గత ఐదేళ్లుగా ఉద్యమం నిర్వహిస్తుండగా, వారికి పోటీగా నాలుగేళ్ల కిందట వైసీపీ నేతలు మూడు రాజధానుల శిబిరం ఏర్పాటు చేశారు. నాలుగేళ్లుగా మందడం గ్రామంలో వైసీపీ నేతలు నిర్వహిస్తున్న మూడు రాజధానుల శిబిరం నేటితో మూతపడింది. ఈ శిబిరం నిర్వాహకుడు గురునాథం, మరికొందరు నేతలు నేడు నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిలో వైసీపీ అనుబంధ బహుజన పరిరక్షణ సమితి నేతలు ఉన్నారు. విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ఈ నేతలు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను కలిశారు.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- 27 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 18 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 2.60 శాతం పడిపోయిన నెస్లే ఇండియా షేరు విలువ



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు నష్టపోయాయి. ఈరోజు మార్కెట్లు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ఎలాంటి సానుకూలతలు లేకపోవడం మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 27 పాయింట్లు నష్టపోయి 73,876కు పడిపోయింది. నిఫ్టీ 18 పాయింట్లు కోల్పోయి 22,434 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**
ఎన్టీపీసీ (1.97%), టెక్ మహీంద్రా (1.75%), టీసీఎస్ (1.67%), భారతి ఎయిర్ టెల్ (1.41%), బజాజ్ ఫైనాన్స్ (1.38%).

**టాప్ లూజర్స్:**
నెస్లే ఇండియా (-2.62%), కోటక్ బ్యాంక్ (-1.43%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-1.35%), టైటాన్ (-1.16%), బజాజ్ ఫిన్ సర్వ్ (-1.08%).

## కేజ్రీవాల్ ఆరోగ్యానికేమీ ఢోకా లేదన్న తీహార్ జైలు అధికారులు

- లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్
- ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా తీహార్ జైల్లో ఉన్న ఆప్ అధినేత
- కేజ్రీవాల్ బ్లడ్ షుగర్ లెవెల్స్ పడిపోయాయంటూ ఆప్ నేతల ఆందోళన
- కేజ్రీవాల్ ను ఇద్దరు డాక్టర్లు పరిశీలించారన్న తీహార్ జైలు వర్గాలు

జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బ్లడ్ షుగర్ లెవెల్స్ దారుణంగా పడిపోయాయని, ఆయన 4.5 కిలోల బరువు తగ్గారని ఆప్ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండడం తెలిసిందే. దీనిపై తీహార్ జైలు వర్గాలు స్పందించాయి. కేజ్రీవాల్ ఆరోగ్యానికి వచ్చిన ముప్పేమీ లేదని, ఆయన కీలక ఆరోగ్య వ్యవస్థలన్నీ భేషుగ్గా ఉన్నాయని జైలు అధికారులు వెల్లడించారు.
కేజ్రీవాల్ ను తాజాగా ఇద్దరు వైద్యులు పరిశీలించారని... రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, కీలక అవయవాల పనితీరు అంతా బాగుందని వారు తెలిపారని వివరించారు. అంతేకాదు, జైలుకు వచ్చేనాటికి కేజ్రీవాల్ 65 కిలోల బరువు ఉన్నారని, ఇప్పుడు కూడా అంతే బరువు ఉన్నారని తీహార్ జైలు అధికారులు స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆయనకు ఇంటి నుంచి వస్తున్న భోజనాన్నే అందిస్తున్నామని పేర్కొన్నారు.
అయితే, ఆప్ మంత్రి అతీశి జైలు వర్గాల ప్రకటనను ఖండించారు. ఈడీ అధికారులు కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసినప్పుడు ఆయన 69.5 కిలోల బరువు ఉన్నారని, ఇప్పుడు ఆయన బరువు 65 కిలోలకు తగ్గిపోయిందని అన్నారు. కేజ్రీవాల్ తీవ్ర మధుమేహంతో బాధపడుతున్నారని, ఆరోగ్య సమస్యలు



ఉన్నప్పటికీ 24 గంటలూ దేశ సేవ, ప్రజా సేవకే అంకితమయ్యారని అతీశి పేర్కొన్నారు. ఆయన అరెస్ట్ అయినప్పటి నుంచి బరువు తగ్గిపోతూ ఉండడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. కేజ్రీవాల్ ను జైల్లో ఉంచడం ద్వారా, బీజేపీ ఆయన ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తోందని మండిపడ్డారు.

## భారతీయుల కోసం టూరిస్ట్ ఈ-వీసా ప్రవేశపెట్టిన జపాన్



భారతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా జపాన్ 'ఈ-వీసా'ను ప్రవేశపెట్టింది. దీంతో పర్యాటకులు తమ పాస్‌పోర్టులలో భౌతిక స్టిక్కర్ల అవసరం లేకుండా ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఏప్రిల్ 1, 2024 నుంచే ఈ-వీసా జారీ ఆరంభమైంది. ఈ కొత్త ప్రోగ్రామ్‌లో భారతీయ పర్యాటకులు ఆన్‌లైన్‌లోనే వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వీఎఫ్ఎస్ గ్లోబల్ ద్వారా నిర్వహిస్తున్న జపాన్ వీసా అప్లికేషన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చు. పర్యాటకుల సౌలభ్యం కోసం ప్రవేశపెట్టిన ఈ-వీసా ప్రోగ్రామ్‌లో వీసా పొందినవారు జపాన్‌లో గరిష్ఠంగా 90 రోజులు పర్యటించవచ్చు. అయితే జపాన్‌లోకి ఎంట్రీ మాత్రం ఒకే ఒక్కసారి ఉంటుంది. అర్హత కలిగివున్న భారతీయులతో పాటు ఇండియాలో నివసిస్తున్న విదేశీయులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు చేసుకునే విధానం ఇదే..**

1. జపాన్ వీసా అధికారిక వెబ్‌సైట్ https://visa.vfsglobal.com/ind/en/jpn/. ను సందర్శించాలి.
2. అప్లికేషన్ ఫామ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు పొందుపరచాలి. ఫొటోలతో సహా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలి.
3. అప్లికేషన్‌ను సమర్పించడానికి అపాయింట్‌మెంట్ తేదీని బుక్ చేసుకోవాలి. దీంతో అపాయింట్‌మెంట్ లెటర్‌తో కూడిన ఈ-మెయిల్ వస్తుంది.
4. దరఖాస్తును అందజేసి.. నిర్ణయం కోసం వేచిచూడాల్సి ఉంటుంది. వీసా అప్లికేషన్ స్టేటస్‌ని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేసుకోవచ్చు.
5. విజయవంతంగా ఎంపికైన దరఖాస్తుదారులకు ఎలక్ట్రానిక్ వీసా జారీ అవుతుంది.
6. ప్రయాణ సమయంలో ఎయిర్‌పోర్టుల వద్ద చెక్-ఇన్ సమయంలో తమ డివైజ్‌లలోని వీసా చూపించాల్సి ఉంటుంది. ఈ-వీసాపై ఉన్న డిస్‌ప్లే ఆప్షన్ మీద క్లిక్ చేస్తే సరిపోతుంది.

## రాష్ట్రంలోని మొత్తం లోక్ సభ సీట్లను ఒకే పార్టీ గెలుచుకోవడం కర్ణాటక చరిత్రలో ఒకేసారి జరిగింది!

- 1951 నుంచి ఎలక్టోరల్ డేటా తీస్తే ఒకసారి మాత్రమే 28 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్
- 1971లో ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో కర్ణాటకలో మొత్తం సీట్లు గెలిచిన కాంగ్రెస్
- గరీబీ హఠావో నినాదంతో అద్భుత విజయం సాధించిన ఇందిరా గాంధీ



కర్ణాటకలో ఇప్పటి వరకు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే 1971లో మొత్తం 28 లోక్ సభ స్థానాలను గెలుచుకుంది. ఇప్పటి వరకు ఈ ఘనత మరే పార్టీ దక్కించుకోలేకపోయింది. లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 28 స్థానాలను తామే గెలుచుకుంటామని బీజేపీ-జేడీఎస్ కూటమి ధీమాగా చెబుతూ వస్తోంది. ఈ క్రమంలో 1951 నుంచి ఎలక్టోరల్ డేటా తీస్తే 1971లో మాత్రమే ఇందిరా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ దీనిని సాధించింది. అప్పుడు తమిళనాడుకు చెందిన కామరాజ్, కర్ణాటకకు చెందిన నిజలింగప్ప వంటి ఉద్దండులు సిండికేట్ గా ఏర్పడి కాంగ్రెస్ కు గట్టి పోటీని ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ మొత్తం సీట్లు గెలిచింది. ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా 1969లోనే బెంగళూరులోని లాల్ బాగ్‌లో వీరంతా సమావేశమయ్యారు. కానీ 'గరీబీ హఠావో' నినాదంతో ఇందిర దేశమంతా అద్భుత విజయం సాధించారు. అయితే ఎన్నికల్లో ఆమె అక్రమాలకు పాల్పడ్డారని ఆ తర్వాత ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ (2014లో రెండు తెలుగు రాష్ట్రాలుగా విభజన జరిగింది), తమిళనాడులో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలోలా కర్ణాటకలో జేడీఎస్ జాతీయ పార్టీలను దీటుగా ఎదుర్కోలేకపోతోంది.

## ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తెనాలి వస్తాను: పవన్ కల్యాణ్

- గత కొన్నిరోజులుగా పవన్ కు అస్వస్థత
- నిన్న పిఠాపురం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన వైనం
- తీవ్ర జ్వరం రావడంతో పిఠాపురం నుంచి హైదరాబాద్ పయనం
- నేడు జరగాల్సిన తెనాలి సభ వాయిదా

జనసేనాని పవన్ కల్యాణ్ అస్వస్థతతో బాధపడుతూనే నిన్న పిఠాపురం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగారు. దాంతో, ఆయనకు తీవ్ర జ్వరం రావడంతో చికిత్స కోసం పిఠాపురం నుంచి హైదరాబాద్ పయనమయ్యారు.
వాస్తవానికి పవన్ ఇవాళ తెనాలిలో వారాహి విజయభేరి సభలో పాల్గొనాల్సి ఉంది. ఆయన హైదరాబాద్ వెళ్లిపోవడంతో ఈ సభ వాయిదా పడింది.
పవన్ ఆరోగ్యం పట్ల అభిమానుల్లోనూ, జనసేన పార్టీ శ్రేణుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అస్వస్థతకు గురికావడం వల్ల తెనాలిలో నిర్వహించవలసిన వారాహి యాత్ర, సభను వాయిదా వేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తెనాలి విచ్చేసి, వారాహి సభలో పాల్గొంటానని ఆయన పేర్కొన్నారు.

## మచిలీపట్నంలో దొంగ ఇళ్ల పట్టాల పంపిణీ... వీఆర్వో శ్రీదేవి సస్పెన్షన్

- మచిలీపట్నంలో 11వ డివిజన్ వీఆర్వోగా పనిచేస్తున్న శ్రీదేవి
- హద్దులు, సర్వే నెంబర్లు లేకుండానే ఇళ్ల పట్టాలు రూపొందించారని ఆరోపణలు
- విచారణ చేపట్టిన జాయింట్ కలెక్టర్
- ఈ వ్యవహారంలో శ్రీదేవి పాత్ర ఉందని నిర్ధారణ




మచిలీపట్నంలో దొంగ ఇళ్ల పట్టాల పంపిణీ వ్యవహారంలో వీఆర్వో శ్రీదేవిపై సస్పెన్షన్ వేటు పడింది. శ్రీదేవి మచిలీపట్నంలో 11వ డివిజన్ వీఆర్వోగా పనిచేస్తున్నారు. ఇటీవల మచిలీపట్నంలో దొంగ ఇళ్ల పట్టాల పంపిణీ వ్యవహారం వెలుగుచూసింది. హద్దులు, సర్వే నెంబర్లు లేకుండానే ఇళ్ల పట్టాలు సిద్ధం చేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో 11వ డివిజన్ వీఆర్వో శ్రీదేవి పాత్ర ఉందని అధికారులు నిర్ధారించారు. రాజకీయ పార్టీల ప్రోద్బలంతోనే పట్టాలు రూపొందించినట్టు ఆర్డీవో వాణి వెల్లడించారు. విధుల్లో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన వీఆర్వో శ్రీదేవిని సస్పెండ్ చేసినట్టు తెలిపారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## అవినీతి పురాణం, గురివింద కచేరీ!

కుమార్తె కవిత అరెస్టయినప్పుడు, కేసీఆర్ ఎందుకు వెంటనే స్పందించలేకపోయారు? కేజ్రీవాల్ అరెస్టును ఖండించినప్పుడు మాత్రమే కవిత పేరు కూడా చేర్చి ఎందుకు మాట్లాడారు? ఆమె అరెస్టయినప్పుడు, కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు ఈడీ అధికారులతో వాదనలు చేశారు తప్ప, అదంతా అన్యాయమని గట్టిగా జనం ముందు ఎందుకు అనలేకపోయారు? మద్యం కుంభకోణంలో కల్వకుంట్ల కవిత ప్రమేయం, ఏమంత గర్వకారణమైన అంశం కాదన్న సంకోచం ఏదైనా కేసీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల మనసులను ఆవరించిందా? ఒక కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తే వేలకొలది కేజ్రీవాల్‌లు పుట్టుకువస్తారని, అరవింద్ ఒక మనిషి కాదు, ఒక భావన అని ఆమ్ ఆద్మీపార్టీ ఎట్లా గట్టిగా అనగలుగుతోంది? దేశంకోసమే నా జీవితం అంటూ కేజ్రీవాల్ జైలు నుంచి పంపిన సందేశాన్ని ఆయన భార్య ఎట్లా సగర్వంగా దేశం ముందు చదవగలిగింది?
పై ప్రశ్నలు, ఒకే కేసులో అరెస్టయిన ఇద్దరిలో ఒకరు నైతికంగా ఎక్కువ, మరొకరు తక్కువ అని చెప్పడం కోసం కాదు. రెండు రాజకీయ సంస్థల ప్రతిస్పందనల్లో ఉన్న తేడాలను చెప్పడానికి కూడా కాదు. ఎన్నికల సందర్భంగా ఆవిష్కృతమయిన రాజకీయవాతావరణాన్ని అర్థం చేసుకోవడానికి ఆ ప్రశ్నలు పనికిరావచ్చు. పెరిగిపోతున్న కర్కశతకు, నిర్దాక్షిణ్యతకు సమాధానంగా రూపుదిద్దుకోగలిగే ప్రతికథనాలను గుర్తించడానికి కూడా సహాయపడవచ్చు. కేసీఆర్ కనుక, మొన్నటి ఎన్నికల్లో అధికారం పోగొట్టుకోకపోయి ఉంటే, ఓడిపోయినాక మరీ ప్రస్తుత దయనీయ స్థితికి ఆయన పార్టీ చేరుకోకపోయి ఉంటే, బహుశా కవిత అరెస్టు జరిగేది కాదేమో? రేపటి కేంద్రప్రభుత్వానికి ఏ విధంగానూ ఆయన ఉపయోగపడగలిగే పరిస్థితి లేదు. ఆ నిరుపయోగత్వం నుంచే కవిత అరెస్టు సులువుగా జరిగిపోయింది. మద్యం కేసులో ఆమె కథానాయిక కాదు. సంధానకర్త వంటి పాత్రలో మాత్రమే ఆమె ఉన్నారట. కేసుకు ఆ పాత్రే కీలకం మరి. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడానికి పూర్వరంగంగా ఆమె అరెస్టు జరిగింది. ఆమెను ప్రధానముద్దాయిల్లో చేర్చి కూడా, అరెస్టు చేయకుండా ఉండే సామర్థ్యం, చాతుర్యం దర్యాప్తు సంస్థలకు ఉన్నాయి కానీ, అంతటి ఔదార్యం ప్రకటించవలసిన అవసరం ఇప్పుడులేదు. కవిత మీద కానీ, బీఆర్ఎస్ మీద కానీ కేంద్రప్రభుత్వం, బీజేపీ, మోదీషా కత్తిగట్టారనుకోవడానికి తగిన రాజకీయ వాదన చెలామణిలో లేదు. తెలంగాణ అధికార కుటుంబ సభ్యురాలై ఉండి కూడా, రాష్ట్ర రాజకీయాలలో అప్రధానమైనపాత్రలోనే మిగిలిపోయిన వ్యక్తి, ఇట్లా రాష్ట్రం దాటి దేశరాజధానిలో ఏదో ధనార్జన మార్గంలో, అది కూడా ఏమంత గౌరవప్రదం కాని మద్యం వ్యాపారంలో, ప్రమేయం పెట్టుకోవడం ప్రజలు హర్షించలేదు. కుంగి కునారిల్లినదశలో, బీఆర్ఎస్‌కు మోదీ మీద కత్తులు నూరగలిగే విలాసత్వమూ లేదు. కేజ్రీవాల్ విషయం అట్లా కాదు. దేశమంతా గెలిచినా ఢిల్లీలో తాము గెలవలేకపోతున్నామని, ఉన్నచోట ఉండకుండా అతను ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తున్నాడని, అన్నిటి కంటె మించి, 'ఇండియా కూటమి'లో భాగమయ్యాడని బీజేపీకి ఆయనంటే కోపం ఉంది. కేజ్రీవాల్ అరెస్టులో నైతిక నిష్ఠ కంటె, పగాప్రతీకారాలూ ఎక్కువని అంటే, బీజేపీ వీరాభిమానులు కూడా పెద్దగా ఖండించబోరు. 370, 400 స్థానాల లక్ష్యాలను అందుకోవడానికి కేజ్రీవాల్ ఒక అవరోధం కూడా కావచ్చు. ఇన్ని రాజకీయ కారణాలున్నంత మాత్రాన, కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో లేరని కాదు. కాకపోతే, తన మీద అభియోగం తప్పని, ఇదంతా కక్షసాధింపు అని ఆయన చెప్పుకుంటే జనం వింటారు, హేళన చేయరు. అరవింద్ కేజ్రీవాల్ అవినీతి సొమ్ము తీసుకుని, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టారని ఈడీయే చెబుతోంది, కవిత విషయంలో ఆ రాజకీయ కారణం కూడా లేదు! సమాజంలోని అన్ని రంగాలకు, ఏదో ఒక నైతికమయిన చెలియలికట్ట ఉంటుంది. కొందరు వ్యక్తుల్లో, కొన్నిచిహ్నాల్లో ఆ హద్దులకు ప్రమాణంగా ఉంటారు. రాజకీయరంగంలో ఒకప్పుడు జయప్రకాశ్ నారాయణ్, తరువాత విపిసింగ్, కొందరికి వాజపేయి, అబ్దుల్ కలాం, అట్లాగే, అన్నా హజారే.. ఆయా కాలాల్లో కొంత నైతిక ప్రభ వెలిగించారు. కారుచీకటి అనుకున్న కాలంలో కూడా జనం ఏదో ఒక ఔన్నత్యాన్ని గుర్తించి లేదా భావించి, దాన్ని ఆశగా నిలుపుకుంటారు. అన్నాహజారే పదిపన్నెండేళ్ల కిందట, ఈ కేజ్రీవాల్ తో కలిసి ఢిల్లీలో చేసిన హడావుడి, రెండో యూపిఎ ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేసింది. భ్రష్టుపట్టిపోవడానికి తగినంత అవినీతి, దుష్పరిపాలన ఆ ప్రభుత్వం చేయలేదని కాదు. నరేంద్రమోదీ వెలిగిపోవడానికి ముందు, యుపిఎ ప్రభుత్వం కేవలం చీకటియుగం మాత్రమేనని నమ్మకంగా చెప్పి, జనాల మనస్సులను సిద్ధం చేసిన కూటమి ఆ నీతిపరులదే! తాము చేసిన అవినీతి వ్యతిరేక ఆందోళన ఇంతటి నిరంకుశ పాలనను తీసుకువస్తుందని ఊహించలేదని ఒక్క యోగేంద్ర యాదవ్ మాత్రమే పశ్చాత్తాపపడ్డట్టున్నారు! తాము ఎటువంటి పర్యవసానాలకు కారణమయ్యారో, సిసోడియా, కేజ్రీవాల్ అనుభవపూర్వకంగా తెలుసుకుంటున్నారు!
ఇప్పుడు, నైతికమయిన బెంచ్ మార్క్ లేవీ సమాజంలో లేవని, అక్కరలేదని కూడా బీజేపీ భావిస్తున్నది. నీతికబుర్లు చెప్పేవారందరూ అవినీతిపరులని నిరూపణ అయిందని, బలంగా ఉండి, దేశాన్ని దృఢత్వం వైపు తీసుకువెళ్లగలిగే తన వంటి రాజకీయ శక్తి ఉనికిలో ఉండగా మరొక ఎంపిక అవసరమే లేదని ప్రజలకు చెబుతోంది. ప్రాంతీయపార్టీలు, చిన్నపార్టీలు అన్నీ%--%అయితే కుటుంబ పార్టీలో లేదా అవినీతి పార్టీలో%--%అయి ఉంటాయని ప్రధాని తన సభల్లో పదే పదే చెబుతూ వస్తున్నారు. తను మాత్రమే ప్రజలే కుటుంబంగా జీవిస్తున్నానని చెప్పుకుంటున్నారు. ప్రజల దృష్టిలో ఈ నాయకులను పలచన చేసినంత మాత్రాన సరిపోదు కాబట్టి, ఆ పార్టీల బలాన్ని, బలగాన్ని ఛిన్నాభిన్నం చేయడానికి ఒకవైపు దర్యాప్తు యంత్రాంగాలను, మరొకవైపు రాజకీయచాణక్యాన్ని ప్రయోగిస్తున్నారు. బహుజన సమాజ్ పార్టీ నాయకురాలు మాయావతి కూడా కేసుల పద్మవ్యూహంలో చిక్కుకోవడం వల్ల మాత్రమే తన పార్టీని నిష్క్రియాత్మకం చేసుకోవలసివచ్చిందని చెబుతారు. అఖిలేశ్ యాదవ్ తల మీద కూడా అనేక కత్తులు వేలాడుతున్నాయి. మమతా బెనర్జీ 'ఇండియా కూటమి'కి ఎడంగా మెలగడానికి తగిన కేంద్రకారణమే ఉన్నదని ఊహిస్తున్నారు. నాడు కేసీఆర్ కూడా మాటల్లో మంటలు కురిపించినా, లోలోపల భయభక్తులతో ఉండడానికి కారణాలున్నాయంటారు. జగన్ సంగతి తెలిసిందే. అట్లాగని, ఈ దండోపాయానికి అందరూ, అన్ని వేళలా లొంగిపోతారని అనడానికి లేదు. కొందరు నిలబడతారు, మరికొందరు ఓపిక నశించాక తిరగబడతారు. జైలులో సుదీర్ఘకాలం గడిపినా, ఇంకా కేసులు ముగియకపోయినా, లాలూ ప్రసాద్ బేలగా మారలేదు, జనాకర్షణా కోల్పోలేదు. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ కూడా తన మీద జరుగుతున్న రాజకీయదాడికి కుంగిపోయేటట్టు కనిపించడం లేదు. అవినీతి వ్యతిరేక ఉద్యమం చేసి తమ ఓటమికి కారణమయిన కేజ్రీవాల్‌తో కాంగ్రెస్ తన సంబంధాలు మెరుగుపరుచుకోవడం విశేషం. 'ఆప్' విస్తరణ ప్రయత్నాలమీద బీజేపీతో సమానంగా కాంగ్రెస్ కూడా ఒకప్పుడు అసహనం చూపింది. కొంతకాలం కిందట రెండుపార్టీల మధ్య పొత్తు అసాధ్యమనిపించింది. కానీ, సర్దుబాటు చేసుకోవడంతో పాటు, ఆశ్చర్యకరంగా ఇప్పుడు ఒకరికొకరు నిలబడుతున్నారు కూడా. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి గట్టి రాజకీయ నినాదం లేదని అంతా అంటున్నారు కానీ, భారతీయ జనతా పార్టీకి కూడా ఈ సారి నినాదాల కొరత ఉన్నది. పరివార్ వాద్, భ్రష్టాచార్ అన్నీ అయిపోయాయి. అబ్ కీ బార్ మోదీసర్కార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ పోయినసారే అయిపోయాయి. చార్ సౌ కే పార్ అన్నది పర్వాలేదు కానీ, అది ప్రధాననినాదం కాలేదు. నినాదమే కాదు, రాజకీయ వాదనే లేదు. రామాలయ ప్రతిష్ఠ ఒక్కటే ఆధారపడదగ్గ ఘనతగా కనిపిస్తున్నది. సాధ్యమైనంత అధిక విజయాలను పోయినసారే సాధించినందున, ఈసారి తరుగే తప్ప పెరుగుదల ఉండదన్నది సాధారణాభిప్రాయం. అయినాసరే, సకల శక్తులను మోహరించి అధికస్య అధికం సాధించాలని ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే, ప్రతిపక్షం అనైతికీకరణ, నిరాయుధీకరణ. ఈ వ్యూహాన్ని గుర్తించి, అవినీతి ముద్రలను ఖాతరు చేయక, రాజకీయ దురుద్దేశ్యాలను ఎలుగెత్తి చాటడమే బాధిత పక్షాలు కనీసంగా చేయవలసింది. ఎన్నికల బాండ్లలో దాగిన రహస్యాలు తెలుస్తున్నప్పుడు, తన నీతి గురించి, ఇతరుల అవినీతి గురించి కేంద్రప్రభుత్వ నాయకులు ఎట్లామాట్లాడగలుగుతారని ఆశ్చర్యం వేస్తుంది. కేంద్ర అధికారపార్టీకి అందిన అనామకపు సొమ్ముతో పోలిస్తే, ఆప్ కు అందిన వందకోట్లు ఎంత? రాజకీయపార్టీలన్నీ అంతో ఇంతో బాండ్ల వీరులే కాబట్టి, పెద్ద కలకలం రాలేదు కానీ, బీజేపీ రాజకీయసొమ్ము ఏమంత స్వచ్ఛమైనది కాదని, అది దాన దండోపాయాలతో సమకూర్చుకున్నదని బాండ్ల విశ్లేషణలు చెబుతున్నాయి. అధికారపార్టీ వేల కోట్ల అవినీతి విరాళాల మీద జాతీయమీడియా మౌనం పాటిస్తుంది. కేజ్రీవాల్ అరెస్టు కు మాత్రం ప్రైమ్ టైమ్ లన్నీ అంకితం చేస్తుంది.
కార్పొరేట్లతో తన ధనానుబంధం ఎంతటిదో తెలిసిపోయినా, పార్టీలో చేరే పేరుమోసిన అవినీతిపరులకు అభయమిస్తున్నట్టు అందరూ గుర్తించినా, బీజేపీకి ఎందుకు పరువు భయం కలగడం లేదు? అన్ని నీతులను రద్దు చేసిన చోట, బలమే నీతి, ధనమే రీతి కాబట్టి. ఉద్వేగాలు వెదజల్లి మనసులను కట్టివేసిన తరువాత, ఇంద్రజాలికులదే సర్వాధికారం కాబట్టి. ప్రతిపక్ష నేతల నేరం అవినీతిపరులు కావడం కాదు, బలహీనులు కావడమే వారి అసలు పాపం!

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

## గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది

## వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల

## ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం

## ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం



కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.

**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

## శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో

## బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి

## ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

# హిట్ రైల్వే స్టేషన్ సీక్వెల్ లో మిల్కీ బ్యూటీ..?



హెబ్బ పటేల్, పూజిత పొన్నాడ, సాయి రోనక్, నాగ మహేష్ ముఖ్య పాత్రల్లో అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది నిర్మించిన 'ఓదెల రైల్వే స్టేషన్' సినిమా 2022 లో ఆహా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. థియేట్రికల్ రిలీజ్ ను స్కిప్ చేసి డైరెక్ట్ ఓటీటీ ద్వారా వచ్చి ప్రేక్షకులను మెప్పించింది. అంతే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా దక్కించుకుం ది. ఇప్పుడు ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్ ను తీసుకు వచ్చేందుకు సంపత్ నంది ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే దర్శకుడు అశోక్ తేజ కథ ను రెడీ చేసినట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ లోని కొన్ని పాత్రలను తీసుకుని కథను కొనసాగించే విధంగా స్క్రిప్ట్ ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెల్ కోసం తమన్నా ను సంప్రదిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. సంపత్ నంది మరియు తమన్నా మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇద్దరు కలిసి పలు సందర్భాల్లో వర్క్ చేశారు. కనుక మరోసారి వీరు కలిసి వర్క్ చేయడం లో అతిశయోక్తి లేదు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. ఓదెల రైల్వే స్టేషన్ లో హెబ్బ పటేల్ ను డీ గ్లామర్ రోల్ లో చూపించిన దర్శకుడు అశోక్ తేజ సీక్వెల్ లో హీరోయిన్ పాత్రను అంతే డీ గ్లామర్ గా చూపించే విధంగా కథ ను రాసుకున్నాడా లేదంటే గ్లామర్ రోల్ లో మోడ్రన్ గా హీరోయిన్ ను చూపిస్తాడా అనేది చూడాలి. సీక్వెల్ గా రాబోతున్న ఆ సినిమా అయిన థియేట్రికల్ రిలీజ్ అవ్వబోతుందా లేదంటే అది కూడా ఓటీటీ ద్వారానే నేరుగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా అనేది కూడా నిర్మాత సంపత్ నంది నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. త్వరలోనే ఈ సినిమా అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## కత్రినా కైఫ్ యొక్క ఆనందకరమైన బీచ్ క్లిక్‌లు



## చీరలో అదితి రావు హైదరీ అద్భుతమైన క్లిక్‌లు!

## తెలుగమ్మాయి హీరోయిన్ గా నటిస్తూ నిర్మించిన 'డియర్ ఉమ



టాలీవుడ్ లో తెలుగు హీరోయిన్లు చాలా తక్కువ అనే సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడిస్తున్నా, మన ఇండస్ట్రీ నుంచి తెలుగు కథానాయికలు మాత్రం రావడం లేదు. ఎప్పుడో ఒకరు ఇద్దరు వస్తున్నారు తప్పితే, మన సినిమాల్లో పెద్దగా తెలుగు అందాలు కనిపించడం లేదు. అలాంటిది ఇప్పుడు సుమయా రెడ్డి అనే ఒక తెలుగమ్మాయి హీరోయిన్ గా మాత్రమే కాదు నిర్మాతగా, కథ రచయితగా ప్రేక్షకులను పలకరించబోతోంది. 'దియా' ఫేమ్ పృథ్వీ అంబార్, సుమయా రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'డియర్ ఉమ'. సుమయ స్వయంగా కథ అందించారు. డైరెక్టర్ సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. ఈరోజు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేశారు. రాక్ స్టార్‌గా మారాలని తపించే యువకుడిగా పృథ్వీ అంబార్ పాత్ర పరిచయంతో 'డియర్ ఉమ' టీజర్ ప్రారంభమైంది. "నా లైఫ్ లో ప్రతీదీ గెట్ అవుట్ సిట్యుయేషన్ యే..." అంటూ తనని తాను ఫెయిల్యూర్ గా పరిచయం చేసుకుంటాడు. తొలి చూపులోనే అతను సుమయా రెడ్డితో ప్రేమలో పడతాడు. 'నేను రాక్ స్టార్ అయితే నువ్వు నన్ను లవ్ చేస్తావా?' అని అడుగుతాడు. దీనికి 'ప్రేమ అనేది ఓ అనిర్వచనీయమైన నిర్వచనం' అని చెప్పడం చూస్తుంటే.. ఆ అమ్మాయికి కూడా ప్రేమ పట్ల గొప్ప అనుభూతి ఉందని అర్థమవుతోంది. కానీ ఆమె ప్రేమను పొందడంలో అతను విఫలమైనట్లుగా టీజర్ ని బట్టి తెలుస్తోంది. 'డియర్ ఉమ' టీజర్ చూస్తుంటే.. ఇది ప్రేమ, దాని వల్ల కలిగే సంతోషం, బాధ వంటి అన్ని రకాల భావోద్వేగాలు కలబోసిన రొమాంటిక్ లవ్ స్టోరీ అనిపిస్తుంది. ఇందులో యాక్షన్ కూడా ఉన్నట్లు చివర్లో హింట్ ఇచ్చారు. ఇందులో హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. సుమయా రెడ్డి అందంగా కనిపించింది. 'నా కణాల్లో జీవం నీ కళ్లు.. నా నరాల్లో ప్రవాహం నీ చూపు' 'అబ్బాయిల ప్రేమలో స్వార్థం ఉండదు.. అమ్మాయిల స్వార్థంలోనే ప్రేమ ఉంటుంది.. అమ్మాయిలిచ్చే షాక్‌లకు.. అబ్బాయిలకు ఇదే సరైన మెడిసిన్' వంటి డైలాగ్స్ ఆలోచింపజేస్తాయి.

ఓవరాల్ గా 'డియర్ ఉమ' టీజర్ సినిమాపై పాజిటివ్ ఇంప్రెషన్ ను కలిగిస్తుంది. మ్యూజిక్ డైరెక్టర్ రధన్ సమకూర్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, రాజ్ తోట కెమెరా వర్క్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సాయి రాజేష్ మహదేవ్ తన మాటలతో టేకింగ్‌తో ఆకట్టుకున్నాడు. సత్య గిడుతూరి ఎడిటింగ్ చేసారు. ఈ సినిమాలో కమల్ కామరాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మి తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ పై సుమయా రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నగేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా, నితిన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. హీరోయిన్ గా నటిస్తూనే, నిర్మాతగా వ్యవహరించడం, దానికి మించి రచయితగా ఆ సినిమాకు కథను కూడా అందించడం అంటే మామూలు విషయం కాదు. ఆ విధంగా మల్టీటాలెంట్ అనిపించుకున్న సుమయ రెడ్డి.. 'డియర్ ఉమ'పై చాలా నమ్మకంగా ఉంది. త్వరలోనే ఈ అందమైన ప్రేమ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తోంది. మరి తెలుగమ్మాయికి ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.